

# తాటిబెల్లం తేనీరు హోటల్ ప్రారంభం

**చిట్యాల అక్టోబర్ 12 ప్రజాజ్యోతి**

చిట్యాల మండల గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన తిరునెల్వేలి తాటిబెల్లం తేనీరు కాఫీ దుకాణాన్ని నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ ప్రారంభించారు.

వివరాలు 2లో



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 13 అక్టోబర్ 2026 పేజీలు:16



# ప్రజా ప్రయోజనాలను కాంక్షించేదిగా ఫోర్త్ ఎస్టేట్ ఉండాలి

- రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి.- ప్రజల పక్షాన నిలవడమే జర్నలిజం లక్ష్యం..
- నాగార్జునసాగర్‌లో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఏఐ, సోషల్ మీడియాపై శిక్షణ..

**నల్లగొండ అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి ప్రతినిధి ):**

ప్రజా ప్రయోజనాలను పరిరక్షించే దిశగా నాలుగో స్థంభమైన మీడియా పనిచేయాలని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తూ, సమాజానికి సరైన సమాచారాన్ని అందించి చైతన్యపరచడమే జర్నలిజం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

వివరాలు 2లో





# నేరాల నియంత్రణకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి



- చిట్యాల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఐజీ
- రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**చిట్యాల అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)**

ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి జోన్ ఐజీ షాహనవాజ్ ఖాసిం సూచించారు.చిట్యాల పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేసి స్టేషన్ లో నిర్వహిస్తున్న విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డులు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీలో స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ,పెండింగ్ కేసుల పరిష్కారం,రహదారి ప్రమాదాల నివారణ,మహిళలు,చిన్నారుల భద్రతపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



వివరాలు 2లో

# ఎల్‌నినోపై అప్రమత్తంగా ఉండాలి!



- ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు..
- తాగునీటికే ప్రథమ ప్రాధాన్యం..
- నీటి లభ్యతను బట్టే పంటల సాగు..- రైతులు అప్రమత్తంగాఉండాలి..
- వదంతులు నమ్మొద్దు!- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.

**నల్గొండ, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**



ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తలెత్తే వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు, ప్రజలను అప్రమత్తం చేసి నష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సోమవారం ఢిల్లీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన రైతులతో మాట్లాడారు.

వివరాలు 2లో

# ప్రజా ప్రయోజనాలను కాంక్షించేదిగా ఫోర్త్ ఎస్టేట్ ఉండాలి

మొదటిపేజీ తరువాయి





ప్రజల పక్షాన నిలవలేకపోతే మీడియాపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం నాగార్జునసాగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సోషల్ మీడియాపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల తర్వాత ప్రజాస్వామ్యంలో మీడియాకు కీలక స్థానం ఉందని, ఆ గౌరవాన్ని, విశ్వసనీయతను కాపాడుకోవాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని చెప్పారు. జర్నలిస్టులు సమాజ సేవకు అంకితమై ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టాలు, పత్రికా యాజమాన్యాలు--జర్నలిస్టుల సంబంధాలు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా మధ్య వ్యత్యాసాలు, జర్నలిజానికి సంబంధించిన చట్టాలు, మార్గదర్శక సూత్రాలపై శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ఏఐ, సమాచార నిర్ధారణ అంశాలపై ఫ్యాక్ట్ చెకర్, ఏఐ శిక్షకురాలు సత్యప్రియ శిక్షణ ఇచ్చారు. సోషల్ మీడియా వినియోగం, సంబంధిత అంశాలపై ముద్దం నరసింహస్వామి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, నల్గొండ జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకుడు యు. వెంకటేశ్వర్లు, జర్నలిస్టుల జిల్లా సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ ఓఎస్‌డీ రహమాన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, మీడియా అకాడమీ పీఆర్వో శైలేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాగార్జునసాగర్, నందికొండ, దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్‌రెడ్డిని శాలువాలు, పూలబొకేలతో సత్కరించారు.

# ఎల్‌నినోపై అప్రమత్తంగా ఉండాలి!

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ వాతావరణ సంస్థ అంచనాల ప్రకారం ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అయ్యే అవకాశాలున్నాయని, అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం వల్ల వ్యవసాయం, తాగునీటి సరఫరాపై ప్రభావం పడవచ్చని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడుకోవాలని సూచించారు. జలాశయాలు, ప్రాజెక్టులు, చెరువుల్లోని నీటికి తాగునీటి అవసరాల్లో ప్రాధాన్యమివ్వాలని, నీటి లభ్యత లేని ప్రాంతాల్లో పంటల సాగు చేపట్టి నష్టపోవద్దని స్పష్టం చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలను ఎంచుకోవాలని, కొత్తగా నాటిన ఉద్యాన పంటలను కాపాడుకోవాలని కోరారు. విత్తనాల లభ్యత, పంటల ఎంపికపై వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, ఎల్‌నినోపై వచ్చే వదంతులను నమ్మవద్దని సూచించారు. రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు రైతులను కాపాడేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం సుమారు 15 లక్షల ఎకరాలు తగ్గిందని తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని నూనెగింజలు, పప్పుధాన్యాలు, స్వల్పకాలిక పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. సాగునీటి వినియోగంపై జిల్లా కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించాలని, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరాపై వాస్తవ పరిస్థితులను రైతులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కనగల్ మండలం పగిడిమర్రి రైతు వేదిక నుంచి హాజరయ్యారు. జిల్లా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి: యాదాద్రి జోన్ ఐజీ షాహనవాజ్ ఖాసిం

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఐజి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలు సావధానంగా విని చట్టప్రకారం సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి బాధితులకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగించేలా విధులు నిర్వహించాలని ఆదేశించారు. చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారితో పాటు ఇతర రహదారులపై రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి కారణాలు విశ్లేషించి సంబంధిత శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యపు వాహన నడుపుడు, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిబంధనల ఉల్లంఘనపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాహనదారులకు శిరస్త్రాణం, సీటుబెల్టు వినియోగం, వేగ నియంత్రణ, రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని, ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి క్షతగాత్రులకు వైద్య సహాయం అందేలా చూడాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్నారులపై నేరాల కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి బాధితులకు రక్షణ, భరోసా కల్పించాలని, గోప్యత కాపాడుతూ నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. దొంగతనాలు, ఇళ్ల దొంగతనాలు, వాహనాల చోరీల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాల్లో నిరంతర నిఘాతో రాత్రివేళ కాపలాను ముమ్మరం చేయాలని సూచించారు. నిఘా కెమెరాల వినియోగాన్ని ప్రోత్సహించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వాడుకోవాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పునరావృత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని, అంతర్జాల మోసాలపై అవగాహన కల్పించి బాధితులు 1930 సంఖ్యకు ఫిర్యాదు చేసేలా ప్రచారం చేయాలని తెలిపారు. పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి సాక్ష్యాధారాలు పకడ్బందీగా సేకరించాలని, న్యాయస్థాన కేసుల్లో సాక్షుల హాజరు, సమన్ల అమలు, నేరారోపణ పత్రాల దాఖలుపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఐజీ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, చిట్యాల సిఐ సురేష్, ఎస్సై వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాటిబెల్లం తేనీరు హోటల్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా దుకాణ యజమాని పంతంగి వెంకన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి నూతన వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయమని, స్వచ్ఛమైన తాటిబెల్లంతో తయారుచేసే తేనీరు కాఫీ ప్రజల ఆరోగ్యానికి మేలు చేస్తుందని, యజమానులు నాణ్యత పాటిస్తూ వ్యాపారంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, సీనియర్ నాయకులు పాటి నర్సిరెడ్డి, గుండెబోయిన సైదులు, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జయారఫ్ శివ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆపదలో క్యామ మల్లేష్ యాదవ్ 50వేల సాయం

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**





బీబీనగర్ రైలు ప్రమాదంలో 350కు పైగా గొర్రెలను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామ పరిధిలోని అలీనగర్‌కు చెందిన బాలముని కిష్టయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి క్యామ మల్లేష్ యాదవ్ పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా క్యామ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, రైలు ప్రమాదంలో గొర్రెలను కోల్పోవడం వల్ల బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని అన్నారు. గొర్రెల పెంపకంపైనే ఆధారపడి జీవించే కుటుంబానికి ఇంతటి నష్టం కలగడం బాధాకరమని పేర్కొన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి మనోధైర్యాన్ని కల్పించడంతో పాటు ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.50 వేల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, జూలూరు మాజీ సర్పంచ్ యకరి రేణుక నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం

## - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మార్కెట్ యార్డులో విధులు నిర్వహిస్తున్న దాడువాయిలు, హమాలీలు, స్వీపర్లకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు, వ్యాపారులకు సేవలందించడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో రోజువారీ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయ మన్నారు ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా కష్టపడుతున్న కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతామని తెలిపారు. మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మార్కెట్ అభివృద్ధితో పాటు అక్కడ పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. కార్మికులకు అవసరమైన సహకారం అందిస్తూ, వారి అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్మికులకు యూనిఫాంల పంపిణీ చేయడం ద్వారా విధుల్లో ఏకరూపత, గుర్తింపు పెంపొందించడంతో పాటు వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నట్లు



పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ పరిధిలో రైతులు, వ్యాపారులు, కార్మికులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి. షఫీ ఉల్లా, మార్కెట్ కార్యదర్శి ఎండి ఫసియొద్దీన్, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, అడ్తి అసోసియేషన్, అపరాల అసోసియేషన్, ట్రేడర్స్ అసోసియేషన్, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, హమాలి కార్మికులు, స్వీపర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 31వ వార్డులో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## కౌన్సిలర్ తబస్సుం శఫీఖ్ అహ్మద్

**భువనగిరి, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి)**

భువనగిరి మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు బంజారాహిల్స్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని కోరుతూ 31వ,వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు గత నెల రోజులుగా బంజారాహిల్స్ ప్రాంతంలో విద్యుత్ శాఖకు సంబంధించిన లైన్‌మన్ లేకపోవడంతో ప్రజలు విద్యుత్ సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని కౌన్సిలర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పుడు, విద్యుత్ లైన్లలో మరమ్మతులు అవసరమైనప్పుడు సమస్యలను సకాలంలో పరిష్కరించడంలో ఇబ్బందులు ఎదురవు తున్నాయని వివరిం చారు. ఈ నేపథ్యంలో బంజారాహిల్స్ ప్రాంతానికి వెంటనే లైన్‌మన్‌ను నియమించి, ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేయాలని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు ని కోరారు. ఈ కార్యక్రమం లో బానోత్ జ్యోతి, బానోత్ సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# కనక దుర్గమ్మ ఆలయంలో కుంకుమ పూజలు

- రెండవ రోజు దసరా రాత్రి ఉత్సవాలు - గాయత్రీ దేవిగా అమ్మవారి దర్శనం



**చిట్యాల అక్టోబర్ 12 ప్రజా జ్యోతి**

చిట్యాల పట్టణంలోని శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు గాయత్రీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పులిహోర, రవ్వ కేసరిని నైవేద్యంగా సమర్పించారు. మహిళా భక్తులు విచ్చేసి కుంకుమార్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం అమ్మవారికి 108 ప్రసాదములతో నైవేద్యం సమర్పించనున్నట్లు ఆలయ ఛైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, బెలిదె సత్యనారాయణ, ఏళ్ల మాధవి, కుమ్మరి దేవి తోపాటు మహిళా భక్తులు... రుద్రారపు జ్యోతి, దుబ్బాక స్వప్న, దోర్నాల మంజుల, ముద్దగోని సుజాత, బొక్క మంజుల, కాచం జయశ్రీ, మందాది కృష్ణవేణి, ముద్దగోని పద్మ, మందాడి హేమలత, రెముడాల స్వప్న, గుండెగోని పూజ, ఆవనగంటి సహస్ర, ధరావత్ సింధు, దుబ్బాక సాహిత్య, దేవలపల్లి ప్రేమలత, జోగు సంతోష, పున్న చందన, ఇమ్మడి సుజాత, బూరుగు ఉష ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సేవకులు రేగొండ వేణుమాధవ్, ఈవో ఏనుగు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

**చిట్యాల అక్టోబర్ 12(ప్రజా జ్యోతి);**



చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో యశోద ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో పిట్టంపల్లి పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు ఐదువందల మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచిత మందులు పొందారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మారుతున్న జీవనశైలి కారణంగా వస్తున్న వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయడమే ఈ శిబిరాల ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేపాల మదన్‌మోహన్, అండే అండాలు రాములు, నారగోని నాగరాజు, సంజీవరెడ్డి, జనగాం రవీందర్ గౌడ్, రేగులగడ్డ నర్సింహాగౌడ్, పాటి మాధవరెడ్డి, పంతంగి కరుణాకర్ గౌడ్, పొన్నం లక్ష్మయ్యగౌడ్, రంగ వెంకటేశ్వర్లు, పందిరి శ్రీనివాసులు, తేరెట్పల్లి హనుమంతు, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, ఏనుగు కాంతిరెడ్డి, బాలగోని రాజు, మేడిశెట్టి శ్రవణ్, గోలి మల్లేష్, దయాకర్, శ్రీనివాస్ రెడ్డి, జయంతి మాల తదితరులు పాల్గొన్నారు.

# వెలిమినేడులో రైతులు ఎఫ్పీవో సభ్యత్వ నమోదు

**చిట్యాల అక్టోబర్ 12(విజన్ ఆంధ్ర);**

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పంచాయతీ వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎఫ్పీవో సభ్యత్వ నమోదు మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఎఫ్పీవోలో సభ్యత్వం తీసుకొని సంఘం ద్వారా అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎఫ్పీవో పనితీరు, విధివిధానాలు, సభ్యత్వం వల్ల కలిగే ప్రయో జనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, ప్యాక్స్ ఉపాధ్యక్షుడు బొంతల అంజిరెడ్డి, ఉప సర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య, పాల సంఘం అధ్యక్షుడు మరగోని యాదయ్య, వార్డు సభ్యులు మంకాల లింగస్వామి, నోముల రాంకుమార్, ప్యాక్స్ సంచాలకులు గంగాపురం భాస్కర్, మామిడి శ్రీరాములు, ప్యాక్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బొంతల రాజిరెడ్డి, ఎఫ్పీవో ముఖ్య కార్యనిర్వహణాధికారి రేగులగడ్డ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.వెలిమినేడులో రైతులు ఎఫ్పీవో సభ్యత్వ నమోదు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**చిట్యాల అక్టోబర్ 12 ప్రజా జ్యోతి**

వరి కోతలు ప్రారంభం ఐనందున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్,అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో అఖిల భారత రైతు సంఘం మహాసభల ప్రాముఖ్యతను తెలుపుతూ సోమవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరెంట్ కోతలతో పంటలు ఎండిపోయి,అల్లాడుతున్న రైతులను అన్ని రకాల ఆదుకోవాలని కోరారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 వ తేదీ నుంచి జరిగే అఖిల భారత కిసాన్ సభలలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర గురించి పోరాట రూపాలు చర్చిస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోనేటి రాములు,రూపని ఇద్దయ్య, బొడ్డు నర్సింహా, శిరసు హన్మయ్య,రుద్రారపు పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ,సమాజంలో లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివి

- సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, దాయం ఝాన్సీ రాజిరెడ్డి

**తుంగతుర్తి ,అక్టోబర్12,(ప్రజా జ్యోతి):**

సమాజంలో పేద ప్రజలకు లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనని సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామపంచాయతీ ఆవరణలో సూర్యాపేట లైన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరం ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో లైన్స్ క్లబ్ సభ్యులు ప్రజల నుండి ఏమీ ఆశించకుండా ప్రజలకే వైద్య శిబిరాలు, అల్పాహార కార్యక్రమాలు పేద ప్రజలకు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు సమాజంలో ఇతరులకు తమకు తోచిన విధంగా సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు ,తుంగతుర్తి లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ పోలవరపు సంతోష్, మండల అధ్యక్షుడు తల్లాడ కేదారి, కోశాధికారి ఓరుగంటి శ్రీనివాస్, బండారు శేషు, ప్రధాన కార్యదర్శి శ్రీను, లైన్స్ క్లబ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# పేదలకు సీఎంఆర్ఎఫ్ అండ

**చింతలపాలెం, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :**

ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చేయూతనిస్తోంది. మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం చింతలపాలెంలో కాంగ్రెస్ పార్టీ రెండో వార్డు సభ్యుడు చింతిరాల సురేందర్ ఇద్దరు లబ్ధిదారులకు అందజేశారు. సురేఖ, రామాంజనేయులు చెక్కులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ నాగరాజు, శ్రీను, శేఖర్, కోటేశ్వరరావు, గోపి, సూరిబాబు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటాలి.. ఓటరు నమోదుపై దృష్టి పెట్టాలి

## - అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

## - బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపు

**అనంతగిరి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

రానున్న వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో మండల నాయకులతో కలిసి పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రజలకు ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాన్ని ఎన్నికల ద్వారా తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల తీర్పునకు వేదిక కావాలని వ్యాఖ్యానించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు అత్యంత కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఈ దిశగా ప్రతి గ్రామంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, పట్టభద్రులకు ఓటరు



నమోదు విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల వారీగా పట్టభద్రుల వివరాలను సేకరించి, అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని చెప్పారు.పట్టభద్రుల సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు వారి హక్కులపై అవగాహన కల్పించాలని మల్లయ్య యాదవ్ సూచించారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రజా సమస్యల పరిష్కారంలోనూ



పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ఓటరు నమోదు కార్యక్రమం పునాదిగా నిలుస్తుందని, ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు నాయకులు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ వైఫల్యాలను బలంగా చేర్చండివార్తను మరింత పత్రికా శైలిలో కుదించండి.ముగింపును మరింత ప్రభావవంతంగా మార్చండి.

---

# నూతన కిరాణా షాపును ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఎల్లయ్య

## - గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారాల అభివృద్ధి

## అభినందనీయం: దాయం ఝాన్సీ రాజిరెడ్డి

**తుంగతుర్తి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని వెంపటి గ్రామంలో మాజీ సర్పంచ్ కొండ గడుపుల నాగయ్య నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా షాపును గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి, వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న వ్యాపారాలు స్థానిక ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తాయని పేర్కొన్నారు. నూతనంగా వ్యాపారం ప్రారంభించిన నిర్వాహకులు వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందిస్తూ, ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి దాసరి మంజుల రామచంద్రు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సగ్గం నరసయ్య, మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, వ్యాపారులు, యువకులు తదితరులు పాల్గొని షాపు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



---

# రైతులకు సాగునీటిపై భరోసా

## - శివగంగ లిఫ్ట్‌పై ఈఈ సమీక్ష

## - ఐదు రోజుల్లో చిన్న ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

## - రైతులతో ఇరిగేషన్ ఈఈ రామ్‌కిషోర్

**చింతలపాలెం, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :**

శివగంగ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు నిరంతరాయంగా సాగునీరు అందించడంతోపాటు, లిఫ్ట్ నిర్వహణలో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఇరిగేషన్ ఈఈ రామ్‌కిషోర్ తెలిపారు. సోమవారం ఆయకట్టు రైతులతో నిర్వహించిన సమావేశంలో లిఫ్ట్ నిర్వహణ, విద్యుత్ సదుపాయాలు, సాగునీటి సరఫరాపై చర్చించారు. మరో ఐదు రోజుల్లో చిన్న ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న ఆపరేటర్‌కు అదనంగా మరొకరిని నియమించడం తోపాటు, లస్కర్లను షిఫ్టుల వారీగా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. లిఫ్ట్ పరిసరాల్లో భద్రత, పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. శివగంగ లిఫ్ట్ నిర్వహణకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్సై పరమేష్ సూచించారు. వాట్సాప్ గ్రూపుల్లో అనవసర చర్చలకు దూరంగా ఉంటూ, సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డీఈ హరికృష్ణ, ఏఈ శ్రీనివాస్, చైర్మన్ గుడిసె వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కందుల ముక్కంటి రెడ్డి, ఉస్తెల నారాయణరెడ్డి, మోర్తల సీతారెడ్డి, వేపల మాదారం ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, సీపీఐ రవి తదితరులతోపాటు చింతలపాలెం, మేళ్లచెరువు మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - ఆత్మకూరు పీహెచ్‌సీ, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా

## తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు, మందుల లభ్యత, వైద్య పరీక్షలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చికిత్సలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ సిబ్బంది విధులకు ఎంతమంది హాజరయ్యారనే



విషయాన్ని తెలుసుకునేందుకు హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలం కవాతు' పుస్తక రచయిత కట్టెల లింగస్వామికి సన్మానం

**చౌటుప్పల్, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)**

చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు, రచయిత కట్టెల లింగస్వామిని ఆదివారం ఘనంగా సన్మానించారు. 'కలం కవాతు' పుస్తక రచన ద్వారా సామాజిక సమస్యలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ ఆయన ప్రజలను చైతన్యపరుస్తున్నారని సభ్యులు కొనియాడారు. అనేక సామాజిక ఉద్యమాల్లో ముందుండే కట్టెల లింగస్వామి మున్ముందు మరెన్నో గొప్ప కవితలు ఆవిష్కరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరు పరమేష్, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్టల భిక్షమయ్య, జాయింట్ సెక్రెటరీ మక్తాల నరసింహ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పిల్లలమర్రి కిరణ్, జ్యోతి, మాజీ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకటాచలపతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎస్.ఆర్. భిక్షపతి, బడుగు శ్రీకాంత్, చామట్ల జంగయ్య, పాల పరమేశ్, జక్కర్తి శేఖర్, జిల్లా రమేష్, పిట్టల భరత్, శ్రీకాంత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## పెద్దరావుపల్లి కుర్మ సంఘం అధ్యక్షుడిగా మోటె రమేష్ కుర్మ

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పెద్దరావుపల్లి గ్రామ కుర్మ సంఘం నూతన అధ్యక్షుడిగా మోటె రమేష్ కుర్మ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మోటె రాజు కుర్మ, మోటె బాల మహంకాళి కుర్మ, చేగూరి ప్రభాకర్ కుర్మ, కార్యదర్శిగా బుడిగె అంజనేయులు కుర్మ, కోశాధికారిగా మోటె పాండు కుర్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మోటె రమేష్ కుర్మ మాట్లాడుతూ, కుర్మ సంఘం అభివృద్ధికి, కులస్తుల ఐక్యతకు కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి, సామాజిక అభివృద్ధికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కుర్మ మోటె కిష్టయ్య కుర్మ, గుల్లం ఐలయ్య కుర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## లక్ష్మీ భావన డయా బెస్ట్ షుగర్ ఫ్రీ రైస్ స్టోర్ ప్రారంభం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ సమీపంలోని యువరాజ్ జెంట్స్ షో రూమ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ భావన డయా బెస్ట్ షుగర్ ఫ్రీ రైస్ స్టోర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. షుగర్ ఉన్నవారు తినడానికి అనుకూలమైన షుగర్ ఫ్రీ రైస్ ను అందుబాటులో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. అనంతరం ప్రొప్రైటర్ రాచర్ల చిరంజీవి మాట్లాడుతూ షుగర్ ఫ్రీ రైస్ మధుమేహం ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించేందుకు సహాయపడుతుందని అన్నారు. గుండె ఆరోగ్యానికి, శరీరానికి కావాల్సిన శక్తిని స్థిరంగా అందిస్తుందని తెలిపారు. ఈ బియ్యాన్ని వినియోగించడం వల్ల బరువు నియంత్రణతో పాటు పోషకాలు లభిస్తాయని అన్నారు. సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత



ప్రజలు తమ సేవలను వినియోగించుకుని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీవుల్లా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, రాచర్ల కమలాకర్, నాయకులు పోలగాని కృష్ణ, తండు శ్రీనివాస్, బిక్కుమల్ల కృష్ణ, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, యాదగిరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్లాక్‌టవర్ అభివృద్ధి పనులపై వరల్డ్ బ్యాంక్ బృందంతో మేయర్ పరిశీలన..

- స్కైవాక్, వాణిజ్య సముదాయం, అర్బన్ ప్లాజా నిర్మాణాలపై చర్చ..
- పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రతకు ప్రాధాన్యం..
- నల్లగొండ నగర అభివృద్ధిలో ప్రధాన లక్ష్యం..
- మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ.



**నల్లగొండ, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**

నల్లగొండ నగర అభివృద్ధిలో భాగంగా ప్రతిపాదించిన క్లాక్‌టవర్ జంక్షన్ అభివృద్ధి ప్రాజెక్టును మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ వరల్డ్ బ్యాంక్ బృందంతో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత స్కైవాక్, వాణిజ్య సముదాయం, అర్బన్ ప్లాజా, రీచార్జ్ వెల్స్ తదితర అభివృద్ధి పనులపై చర్చించారు. నగర అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని ఈ సందర్భంగా చర్చించారు. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతులు, భూసంబంధిత అంశాలు, ప్రజాభిప్రాయాల సేకరణ, నిర్మాణ సమయంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలపై వరల్డ్ బ్యాంక్ బృందం పలు సూచనలు చేసింది. అభివృద్ధి పనుల ప్రణాళిక, అమలులో అవసరమైన జాగ్రత్తలను వివరించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అబ్బగోని రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి. మనోహర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి. అశోక్ కుమార్, అసిస్టెంట్ ఇంజినీర్ వి. దిలీప్ భర్గవ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# జల సంరక్షణ... పట్టణాభివృద్ధే లక్ష్యం

# హాలియా పురపాలక సర్వసభ్య సమావేశం.!

## - ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం

## - పారిశుద్ధ్య నిర్వహణ, భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి

**హాలియా,అక్టోబరు 12(ప్రజా జ్యోతి):**

హాలియా పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అధ్యక్షతన సోమవారం జనరల్ బాడీ (సర్వసభ్య) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన,పారిశుద్ధ్య నిర్వహణ వర్షపు నీటి సంరక్షణ తదితర కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి పలు ముఖ్యాంశాలపై తీర్మానాలు చేశారు.

### నీటి సంరక్షణకే ప్రథమ ప్రాధాన్యం

వరల్డ్ వైడ్‌గా 'ఎల్ నినో' ప్రభావం వల్ల వాతావరణంలో ప్రతికూల మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున,నీటి సంరక్షణ చర్యలు అత్యంత ఆవశ్యకమని మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి వివరించారు. భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు వర్షపు నీటి సంరక్షణతో పాటు ప్రతి ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నీటి వృథాను అరికడుతూ,అందుబాటులో ఉన్న జల వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు.

### పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి

మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. హాలియా




పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడు కోవడంతో పాటు, ఇంటింటా తడి చెత్త మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని వేగవంతం చేయాలన్నారు. పట్టణాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి

హాలియాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని సమావేశం అభిప్రాయపడింది.



పారిశుధ్యం, నీటి సంరక్షణ,మౌలిక వసతుల కల్పనలో పురపాలక వర్గానికి ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు నకిరకంటి అన్నపూర్ణ (2వ వార్డు), కడమంచి ప్రమీల (4వ వార్డు), చిట్టిపోలు శ్రీదేవి (5వ వార్డు), బొంగరాల యేసు రాజు (6వ వార్డు), గౌహర్ జబీన్ (8వ వార్డు), చెరుపల్లి ముత్యాలు (9వ వార్డు), పిల్లి చంద్రకళ (10వ వార్డు), దేపావత్ ప్రసాద్ (11వ వార్డు),ఎడవల్లి మేరీ (12వ వార్డు),కో-ఆప్షన్ సభ్యులు కొమ్మనబోయిన జయమ్మ, వర్కాల శేఖర్ రెడ్డి, మహమ్మద్ రషీద్,మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ఆర్థిక చేయూత...

## - హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**




హాలియా పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో వైద్య సేవలు పొందిన పేద కుటుంబాలకు ఆర్థికంగా ఊరటనిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పేదల ఆరోగ్యానికి కొండంత చేయూతగా నిలుస్తోందని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పేర్కొన్నారు. నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి సహకారంతో హాలియా మున్సిపాలిటీ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఐతరాజు నాగరాజుకు రూ. 60,000, పానుగుండ్ల శివకుమార్‌కు రూ. 31,000,జానపాటి శిరీషకు రూ. 7,000 చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని,ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి చొరవతో నియోజకవర్గంలోని అర్హులందరికీ సంక్షేమ ఫలాలు వేగంగా అందుతున్నాయని తెలిపారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ప్రభుత్వం అందించిన ఈ సహాయం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,గౌహర్ జబీన్ మజహర్,దేపావత్ ప్రసాద్ నాయక్,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,కో-ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, మహమ్మద్ రషీద్, కొమ్మనబోయిన జయమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దసరా పండుగ ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి : కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

**భువనగిరి,అక్టోబర్ 12ప్రజాజ్యోతి**

ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా తేది: 20.10.2026 న బ్రహ్మంగారి దేవాలయం,నల్గొండ రోడ్ రాంనగర్, 22వ వార్డు,భువనగిరి నందు దసరా పండుగను ఘనంగా నిర్వహించనున్నామని మునిసిపల్ చైర్ పర్సన్,మరియు కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయంలో దసరా రోజున జమ్మి ఆకు తీసుకోవడానికి భువనగిరి పట్టణ ప్రజలందరూ విచ్చేయడం ఆనవాయితీగా వస్తోంది. వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రజల భద్రత మరియు సౌకర్యార్థం ప్రతి సంవత్సరం మున్సిపాలిటీ తరపున చేయబడే ఏర్పాట్లను ఈ సంవత్సరం కూడా చేయవలసిందిగా కోరుచున్నాను. ప్రత్యేక పారిశుధ్యం ఆలయ పరిసర ప్రాంతాలు,మరియు దారి మొత్తం ప్రత్యేక పారిశుధ్య పనులు, లైటింగ్ అలాగే ప్రజల రక్షణ కొరకు మరియు రద్దీని నియంత్రించుటకు బారికే డింగ్ ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం మరియు బ్లీచింగ్ ఇతర ఏర్పాట్లను చేయాలని కోరారు.





# గుండాల--గంగాపురం మార్గంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

## - నెల రోజులుగా వృథాగా పోతున్న తాగునీరు.. పండుగ వేళ నీటి ఇబ్బందులు తప్పవా?

**గుండాలఅక్టోబర్12(ప్రజా జ్యోతి) :**

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకానికి చెందిన వాటర్ పైప్‌లైన్ పగిలిపోవడంతో నీరు వృథాగా పోతోంది. గుండాల మండల కేంద్రం నుంచి గంగాపురం గ్రామానికి వెళ్లే మార్గంలో పైప్‌లైన్ దెబ్బతిని సుమారు నెల రోజులుగా నీరు వృథాగా పోతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ప్రభుత్వం ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి చేపట్టిన ఈ పథకంలో పైప్‌లైన్ పగిలి నీరు వృథాగా పోతుండటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.ముఖ్యంగా బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా పట్టణాల్లో నివసించే ప్రజలు తమ స్వగ్రామాలకు వచ్చే అవకాశం ఉంది. ఈ సమయంలో గ్రామాల్లో తాగునీటి అవసరాలు పెరిగే అవకాశం ఉండటంతో, పైప్‌లైన్ లీకేజీని సకాలంలో అరికట్టకపోతే నీటి సమస్య ఏర్పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి, తాగునీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

---

# కాంగ్రెస్ వైఫల్యాలను పట్టభద్రుల్లోకి తీసుకెళ్లాలి

## - 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది? నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ పాలన

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## - మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**నడిగూడెం, అక్టోబర్ 12, ప్రజా జ్యోతి:**

రాబోయే వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామంలో మండల పార్టీ నాయకులతో కలిసి పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యాన్ని పట్టభద్రులకు వివరించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. నిరుద్యోగ యువత ఆశలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో ఎండగట్టాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలని కోరారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించాలిఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు అత్యంత కీలకమని పేర్కొన్న మల్లయ్య యాదవ్.. అర్హులైన



ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో చేపట్టాలని సూచించారు. గ్రామాలు, మండలాల వారీగా ఓటరు నమోదు ప్రక్రియను పర్యవేక్షించేందుకు సమన్వయకర్తలను నియమించినట్లు తెలిపారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్యులు, న్యాయవాదులు, బ్యాంకు ఉద్యోగులతో పాటు డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు నిండిన అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు.గతంలో ఓటరుగా నమోదైన పట్టభద్రులు కూడా ప్రస్తుత ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఓటరు జాబితాలో పేరు నమోదు కోసం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఓటరు నమోదు




పురోగతిని సమీక్షిస్తూ అర్హులైన వారందరి నమోదు పూర్తయ్యేలా కృషి చేయాలని కోరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించే విజయం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని మల్లయ్య యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్తకు అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తూ సమష్టిగా కృషి చేస్తే పార్టీ అభ్యర్థి విజయానికి బలమైన పునాది వేయవచ్చని అన్నారు. ఓటరు నమోదు నుంచి ఎన్నికల ప్రచారం వరకు ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

---



# మునగాల మండలన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**మునగాల 12(ప్రజా జ్యోతి):**

తీవ్రమైన వర్ష ప్రభావం వల్ల వేసిన పంటలు ఎండిపోయి బోర్లు బావుల కింద పెట్టిన పంటకు సరైన విద్యుత్తు అందక పంటలన్నీ ఎండిపోతున్నాయని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం తిమ్మారెడ్డి గూడెం రైతులతో కలిసి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్క గ్రామాలలో బావులు బోర్ల కింద వేసిన వరి చిరుపొట్ట దశకు వచ్చింది ఈ సమయంలో కరెంటు కోత వల్ల వరి పొలాలు ఎండిపోయి ఎండిపోతున్న ప్రభుత్వ యంత్రాంగం కనీసం పట్టించుకోవడం లేదని యుద్ధ ప్రాతిపట్టిన కరువు సహాయక చర్యలు చేపట్టాలని మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులు పంట కొరకు పెట్టిన పెట్టుబడి వెళ్లే పరిస్థితి లేక అప్పుల పాలు అయ్యే పరిస్థితి వచ్చింది రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వాలని ఎండిపోతున్న పంటలను రక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎండిపోయిన పంట పొలాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని వారన్నారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని వెంటనే రెవిన్యూ వ్యవసాయ అధికారులు సర్వే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి పిచ్చిరెడ్డి ఎర్ర ఉపేందర్ రెడ్డి ఏసి రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కట్ట మైసమ్మ తల్లి దేవాలయ మహోత్సవం

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**

పట్టణంలోని పెద్ద చెరువు వద్దగల శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం, నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమైంది. ఆశ్వయుజ శుద్ధ విదియను పురస్కరించుకుని అర్చకులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాగణపతి పూజ, అఖండ దీపారాధన, రక్షాబంధనం, అగ్నిప్రతిష్ఠ, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముప్పిడి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం అంజయ్య, గుణంగారి దినేష్ రెడ్డి, పోతగల్లు దానయ్య, కొమ్ము లక్ష్మణ్, గౌరవ సలహాదారులు బొక్క బాల్ రెడ్డి, కోయ్యడ నరసింహ, గునిగంటి మల్లేష్, చేరాల నరసింహ, ఉపాధ్యక్షులు మెరుగు బాలకృష్ణ యాదవ్, కేసారం బాల్ రెడ్డి, నల్ల నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి దోడ్డమోని దినేష్ యాదవ్, సహాయ కార్యదర్శులు సంకు నరసింహ, గోర్కంటి బాలయ్య, దొడ్డమోని ప్రభాకర్, కోశాధికారి మోటే మహేష్, వంగూరి సైదులు, కొమ్ము చంద్రయ్య, సాంస్కృతిక కార్యదర్శి సొల్లు శంకరయ్య, సహాయ సాంస్కృతిక కార్యదర్శి సైదులు సత్యనారాయణ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# డైమండ్ జ్యూయలర్స్ నందు డైమండ్ మేళా

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ విజయవాడజాతీయ రహదారి సర్వీస్ రోడ్ లో సీఎంఆర్ షాపింగ్ మాల్ సమీపంలోని డైమండ్ జ్యూయలర్స్ నందు రెండు రోజుల పాటు నిర్వహించిన డైమండ్స్ మేళాకు సోమవారం మున్సిపల్ చైర్మన్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైమండ్ జ్యువెలర్స్ నందు దసరా పండుగ సందర్భంగా ఇస్తున్న ప్రత్యేక డిస్కౌంట్లతో ప్రత్యేక ఆభరణాలు స్టాక్ వచ్చిందని తెలిపారు. ఈ అవకాశాన్ని కస్టమర్లు వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం డైమండ్ జ్యూయలర్స్ నిర్వాహకులు తెడ్ల పురుషోత్తం, పొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా రెండు రోజుల పాటు డైమండ్స్ మేళా నిర్వహించామని అన్నారు. ప్రజల నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవల తో ప్రజాదరణ పొందాలి..!

## - డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ
## - నూతన రాఫా సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభం
## - ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయడమే లక్ష్యం
## - ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాపోలు కరుణాకర్

**మిర్యాలగూడ, అక్టోబర్ 12,(ప్రజాజ్యోతి):**

మెరుగైన వైద్య సేవలతో ప్రజల ఆదరణ పొందాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణం లోని డాక్టర్స్ కాలనీలో రాఫా సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్, డయాగ్నోస్టిక్స్ అండ్ ఫార్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఫుల్లీ ఆటోమేటెడ్ మెషిన్లతో కూడిన ల్యాబ్‌ను స్థానిక ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి తనయుడు బత్తుల సాయి ప్రసన్న కుమార్ రెడ్డితో కలిసి ఘనంగాప్రారంభించారు.?ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ అత్యాధునిక ల్యాబ్ సౌకర్యాలతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేలా రాఫా హాస్పిటల్ ను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. వైద్య పరీక్షలు చికిత్సల కోసం హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే అందుబాటులో మెరుగైన సదుపాయాలు రావడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాపోల్ కరుణాకర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే తమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఇకపై ప్రత్యేక వైద్య పరీక్షల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, మిర్యాలగూడలోనే అత్యంత కచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందించే ఫుల్లీ ఆటోమేటెడ్ ల్యాబ్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. అలాగే, ఈ క్లినిక్ ద్వారా ప్రతిరోజూ న్యూరాలజిస్ట్, న్యూరో సర్జన్, యూరాలజిస్ట్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్,



రుమటాలజిస్ట్, ఆంకాలజిస్ట్ వంటి వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన సూపర్ స్పెషాలిటీ విజిటింగ్ డాక్టర్ల సేవలు రోగులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యసంరక్షణ పెంపొందించేందుకు రాబోయే రోజుల్లో ప్రత్యేక హెల్త్ క్యాంప్స్, అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాపోలు హెప్సిబా, ఫార్మా శాస్త్రవేత్త జాషువా, జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గుడిపాటి నవీన్, దేశిడి శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఫరూక్, పట్టణ అధ్యక్షుడు కోడి రెక్క ఇంద్ర కుమార్, కృపయ్య, రాపోలు నరసయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్దే ధ్యేయం...

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి
## - రూ.3.80 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**హాలియా,అక్టోబర్12(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, పట్టణాభివృద్ధే ధ్యేయంగా రూ. 3.80 కోట్ల (టి.యు.ఎఫ్.ఐ.డి.సి) నిధులతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ప్రారంభించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని అన్ని వార్డులను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యు.ఎఫ్.ఐ.డిసి)నిధుల ద్వారా పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మారుస్తున్నామని, దీనివల్ల ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్, మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్, చేరుపల్లి ముత్యాలు, బొంగరాల ఏసురాజు, దేపావత్ ప్రసాద్ నాయక్, పిల్లి ఆంజనేయులు, కడమంచి శ్రీను, కో ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, మహమ్మద్ రషీద్ కొమ్మనబోయిన జయమ్మ, పబ్లిక్ హెల్త్ ఏఈ సురేష్, స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్ల సలహాదారులు, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

## - నాణ్యమైన రీతిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన..

## - అదనపు కలెక్టర్ (రెవిన్యూ )జే. శ్రీనివాస్.

## - ప్రజావాణికి 125 ఫిర్యాదులు.. రెవెన్యూ శాఖకు 68..

**నల్లగొండ, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి అందే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి, నాణ్యమైన పరిష్కారం చూపాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధితులకు సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని స్పష్టం చేశారు.సోమవారం నల్లగొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజలు ప్రజావాణికి వస్తుంటారని, వారి సమస్యలను బాధ్యతగా పరిశీలించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించి రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో అందిన దరఖాస్తులపై ఎప్పటి కప్పుడు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. సాధ్యమైనంతవరకు సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏదైనా కారణంతో దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే, అందుకు గల స్పష్టమైన కారణాలను సంబంధిత దరఖాస్తుదారులకు లిఖిత పూర్వకంగా తెలియజేయాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రతి వారం శాఖలవారీగా ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. అధికారులు జవాబుదారీతనంతో పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అన్నారు. తమ శాఖల పరిధిలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించిన వివరాలను మంగళవారం లోపు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 125 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 68, ఇతర శాఖలకు సంబంధించి 57 దరఖాస్తులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన..

## - ఏఐసీసీ ఆధ్వర్యంలో ఆందోళన.. పాల్గొన్న నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత






**నల్గొండ, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పాల్గొన్నారు.దేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, ఓటర్ల జాబితా సవరణలో అర్హులైన ఓటర్లకు ఎలాంటి అన్యాయం జరగకూడదనే డిమాండ్లతో కాంగ్రెస్ పార్టీ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో ఎన్నికల సంఘం పనితీరు, జవాబుదారీతనంపై చర్చకు ఈ ఆందోళన వేదికైంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పున్న కైలాష్ నేత, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమానికి తన సంఘీభావాన్ని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ తన నిరసన ద్వారా డిమాండ్ చేస్తోంది.దేశ రాజధానిలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పాల్గొనడం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల జాతీయ స్థాయి రాజకీయ కార్యక్రమాల్లో భాగస్వామ్యాన్ని చాటింది. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోంది.

# వీడియో కాన్ఫరెన్స్ లో రైతులకు అవగాహణ..

**నూతనకల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొన్నారు.. ఈ మేరకు మండలంలోని తాళ్ళసింగారం, మిర్యాల, దిర్శనపల్లి రైతు వేదికల్లో రైతుల కోసం ద్వారా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చరవాణి ద్వారా రైతులకు సందేశాన్ని అందించి తగిన సూచనలు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంతో సంభవించే పరిణామాలు రాబోయే రబీ సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు దిశా నిర్దేశం చేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను వేయాలని, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్, ఏఈ (ఎలక్ట్రికల్) ప్రణయ్ కుమార్, సర్పంచులు జటంగి నాగలక్ష్మిగణేష్ యాదవ్, గుగులోత్ కృష్ణ నాయక్, ఏఈఓలు జానయ్య, సాయిప్రసాద్, పావని, పంచాయతీ కార్యదర్శులు, సెర్ఫ్ సిబ్బంది, ఆయా రైతు వేదికల పరిధిలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచనవిరమించుకోవాలి 24గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు

**గుండాల అక్టోబర్12(ప్రజా జ్యోతి):** విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, సిపిఎంజిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. సోమవారం గుండాల సబ్ స్టేషన్ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(ఈఆర్ సి) ట్రూ ఆఫ్ పేరుతో విద్యుత్ చార్జీలను పెంచే ఆలోచన విరమించుకోవాలని అన్నారు .నిత్యావసర వస్తువులధరలు, గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రజలు ఆర్థిక పరిస్థితి దిగజారి,సతమతమవుతున్నారని మరో పక్కఎల్ నినో, కరువు వెంటాడుతున్న సమయంలో విద్యుత్, చార్జీలుపెంచడంమూలిగే నక్కపై తాటిపడ్డ చందంగా ఉంటుందనిఅన్నారు. వెంటనే విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచనవిరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. గుండాల మండలంలో కరెంటు కోతలతో పంట పొలాలు ఎండిపోతున్నాయని, రైతులకు 8గంటల కరెంట్ కూడా ఇవ్వటం లేదని వచ్చి పోయే కరెంటుతో స్టార్టర్లు, మోటర్లు కాలిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఆవేదనవ్యక్తంచేశారు. రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన కరెంటు ఇచ్చి పంటపొలాలనుకాపాడాలని కోరారు. ప్రజా అవసరాకు అనుగుణంగా అదనపుసబ్ స్టేషన్, ట్రాన్స్ఫార్మర్లు, స్థంబాలు ఏర్పాటుచేయాలని, ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ ఏర్పాట్లు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఈఅంబాలనర్సింహ్మా, లైన్ మెన్ అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అనంతుల అంజయ్య,బత్తినిబిక్షం,యండి.ఖలీల్, అబ్బయ్య, సాలమ్మ పాల్గొన్నారు.

# వెలిమినేడులో రైతులు ఎఫ్పీవో సభ్యత్వ నమోదు

**చిట్యాల అక్టోబర్ 12(ప్రజా జ్యోతి);** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పంచాయతీ వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎఫ్పీవో సభ్యత్వ నమోదు మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఎఫ్పీవోలో సభ్యత్వం తీసుకొని సంఘం ద్వారా అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఎఫ్పీవో పనితీరు, విధివిధానాలు, సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, ప్యాక్స్ ఉపాధ్యక్షుడు బొంతల అంజిరెడ్డి, ఉప సర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య, పాల సంఘం అధ్యక్షుడు మరగోని యాదయ్య, వార్డు సభ్యులు మంకాల లింగస్వామి, నోముల రాంకుమార్, ప్యాక్స్ సంచాలకులు గంగాపురం భాస్కర్, మామిడి శ్రీరాములు, ప్యాక్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బొంతల రాజిరెడ్డి, ఎఫ్పీవో ముఖ్య కార్యనిర్వహణాధికారి రేగులగడ్డ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# శారాజీపేట ఉచిత వైద్య శిబిరం

**ఆలేరు అక్టోబర్ 12( ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ కంటి మధు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 125 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు ప్రజలకు అవసరమైన ఆరోగ్య సూచనలు అందించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంతి మధు మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హారిక సిహెచ్ఓ సత్య ఎస్ టి ఎస్ జ్యోతి ఎస్ టి ఎల్ ఎస్ నితీష్ ఏఎన్ఎం అనుజ తదితరులు పాల్గొన్నారు.





# అండగా ఉంటా - పిల్లుట్ల రఘు

## - మల్లేశ్వరి కుటుంబానికి పరామర్శ

## - బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

**చింతలపాలెం, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండలం నక్కగూడెం తండాకు చెందిన 12 ఏళ్ల బాలిక మల్లేశ్వరి మృతి నేపథ్యంలో ఆమె కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లుట్ల రఘు సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి తన వంతుగా రూ.25 వేల ఆర్థిక సాయం ప్రకటించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ.. బాలిక మల్లేశ్వరి మృతికి సంబంధించి చికిత్సలో వైఫల్యం జరిగిందనే ఆరోపణలు ఉన్నాయని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించి మృతి చెందడం బాధాకరమన్నారు. మృతదేహాన్ని తరలిస్తున్న అంబులెన్స్ ను పోలీసులు సుమారు మూడు గంటలకు పైగా కనిపించకుండా చేశారన్న ఆరోపణలపై కూడా నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు. బాధిత కుటుంబం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్థానిక ఎస్ఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (డీసీహెచ్) ప్రకటించిన పరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధిత కుటుంబ సభ్యులకు వెంటనే అందించాలని కోరారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే బాధిత కుటుంబానికి శాశ్వత ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ ఉద్యమ నాయకుడు, అడ్వకేట్ నగేష్ రాథోడ్, మాజీ సర్పంచ్ జీవల రవీందర్, మాజీ ఉపసర్పంచ్ దొంగరి నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు దొంగరి సైదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు దొంగరి సైదయ్య, పాండు జీవల, మాలోత్ చందర్ రావు, గుగులోత్ వెంకటేశ్వర్లు, జగన వెంకటేశ్వర్లు, గుగులోత్ భాస్కర్, బధ్య, నాగు, భూపాల్,ఉంగరాల సైదా, బాలు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి బొట్టుని పొదుపుగా వాడాలి..

## తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే పంటలను సాగు చేయాలి..

### - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్







**నల్గొండ అక్టోబర్ 12,(ప్రజా జ్యోతి):**

ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని, రానున్న 300 రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.సోమవారం పగిడిమర్రి గ్రామంలో రైతు వేదిక సెంటర్లో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటి వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. నాగార్జున సాగర్‌లో సాగునీటి లభ్యత పరిమితంగా ఉండటంతో చెరువులు, కాలువలు, బోరుబావుల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని ,ప్రతి నీటి బొట్టును కాపాడుకుంటూ, ఎంత అవసరమో అంత మాత్రమే వినియోగించు కోవాలన్నారు.భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా పెసర్లు, మినుములు, కందులు, పొద్దుతిరుగుడు, నువ్వులు వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. రైతులు పరస్పరం చర్చించుకుని ప్రత్యామ్నాయ పంటలపై తమ అభిప్రాయాలను తెలియజేస్తే, వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. పండ్లు, కూరగాయల సాగు వంటి ప్రత్యామ్నాయాలపై రైతులు దృష్టి సారించాలన్నారు.జూన్, జూలై నెలల వరకు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, అందరూ సమష్టిగా పనిచేసి నీటి ఎద్దడిని అధిగమించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పనులను వినియోగించుకుని కూలీలు జీవనోపాధి పొందవచ్చని తెలిపారు.రైతులకు అవసరమైన స్ప్రింక్లర్లు తదితర వ్యవసాయ పరికరాల వివరాలను తెలియజేస్తే, ప్రభుత్వ సహకారంతో వాటిని సమకూర్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న 5 రైతు క్లస్టర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా హార్టికల్చర్ అధికారి శేఖర్, ట్రాన్స్కో ఎస్ఈ ,తహసిల్దార్ పద్మ ఎంపీడీవో వేద రక్షిత సర్పంచ్ నాగవెల్లి నాగమణి సైదులు, ఏఈఓ కీర్తన, జగల్ రెడ్డి, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### - టీజీఈ జెఏసి జిల్లా చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భగత్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

**ఆలేరు అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ సంబరాలను స్థానిక ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఈ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ధరణికోట భగత్, టీజీవో జిల్లా కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్ హాజరై మహిళా ఉద్యోగులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ వ్యక్తులు బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రకృతి ఆరాధనకు ఐక్యతకు ప్రతిక అని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని ఐక్యతను పెంపదించడంతోపాటు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు. మహిళా ఉద్యోగుల భాగస్వామ్యంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగ సంఘ నాయకులు చైతన్య ,సుప్రియ ,నవ్య ,శివాని, జ్యోతి అరుణా కుమారి, స్వరాజ్యం, శ్రీనివాస్ శశికాంత్ గౌడ్ గురునాథం కరుణాకర్ సత్యనారాయణ సర్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# పేరూరు స్వయంభూ సోమేశ్వరాలయంలో రాజగోపుర నిర్మాణానికి భూమి పూజ

**హాలియా,అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**

అనుముల మండల పరిధిలోని చారిత్రాత్మక పేరూరు గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి దేవస్థానంలో రాజగోపుర నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా,శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి నాయకత్వంలో ఈ పవిత్ర కార్యం ఘనంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి,ఆలయ అభివృద్ధికై రాజగోపుర నిర్మాణానికి అంకురార్పణ చేశారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి గ్రామీణులు,భక్తులు చూపుతున్న ఆదరణ, సహకారం అభినందనీయమని ప్రతినిధులు పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ వేడుకలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు కొండూరు శోభన్ బాబు,జానపాటి రామలింగయ్య,ఆలయ కార్యదర్శి రాము, విద్యుత్ శాఖ లైన్ మెన్ ఆనంద్ బాబు దేవాలయ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దేవి నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి!

### - భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలి - ఎస్ఐ తేజస్విని .

**నడిగూడెం, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**

మండలవ్యాప్తంగా నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మండల ఎస్ఐ తేజస్విని ఉత్సవ నిర్వాహకులకు సూచించారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.దుర్గామాత విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన మైకుల శబ్దం వల్ల ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రధాన రహదారుల పక్కన ఏర్పాటు చేసిన మండపాల వద్ద వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలని పేర్కొన్నారు.బతుకమ్మల నిమజ్జనం కోసం చెరువులు, కాల్వల వద్దకు వెళ్లే మహిళా భక్తులు అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రాంతాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.దేవి నవరాత్రి ఉత్సవాలను భక్తిభావంతో, క్రమశిక్షణతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ఐ తేజస్విని విజ్ఞప్తి చేశారు.



# అక్షయ పాత్ర వంటశాల నిర్మాణానికి భూమిపూజ

**- 50 వేల మంది విద్యార్థులకు పౌష్టికాహార అల్పాహారమే లక్ష్యంగా భారీ ప్రాజెక్టు- సీఎస్ఆర్ నిధులతో అండగా నిలిచిన దివిస్ ల్యాబొరేటరీస్**



**చౌటుప్పల్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించే బృహత్తర లక్ష్యంతో చౌటుప్పల్ మండలం తంగడపల్లి రెవిన్యూ పరిధిలోని తంగడపల్లి చెరువు సమీపంలో అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కేంద్రకృత వంటశాల నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం దివిస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి 12 కోట్ల పద్దెనిమిది లక్షల అరవై రెండు వేల ఏడు వందల రూపాయల భారీ ఆర్థిక సహకారాన్ని అందిస్తోందని, ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సుమారు 50 వేల మంది పాఠశాల విద్యార్థులకు నిరంతరం పౌష్టికాహార అల్పాహారం లభిస్తుందని దివిస్ ల్యాబొరేటరీస్ ప్రతినిధులు తెలిపారు. బడిలో పిల్లలకు పౌష్టిక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని, తరగతి గదుల్లో చదువుపై ఏకాగ్రతను పెంపొందించేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. చిన్నారుల సంక్షేమం, ఉజ్వల భవిష్యత్తు కోసం చేపడుతున్న ఈ వంటశాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి సేవలు అందిస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దివిస్ ల్యాబొరేటరీస్ ప్రతినిధులు బి. కిరణ్, హెచ్‌కేఎం చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ సత్య గౌర చంద్ర దాస స్వామీజీ, శ్రీ కాంతీయ దాస స్వామీజీ, శ్రీ కృష్ణ ప్రేమ దాస స్వామీజీ, శ్రీ సద్గుణ భక్త దాస స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.



# యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆలేరు అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గోలనుకొండ రైతువేదికలో సోమవారం నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున, యాసంగి 2026--27 సీజన్‌లో నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ ఇంకా రెడ్డి సూచించారు. సోమవారం వారు మాట్లాడుతూ వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల లభ్యతను పరిగణనలోకి తీసుకుని రైతులు పంటలను ఎంచుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఎల్‌నినో ప్రభావంతో సంభవించే వాతావరణ మార్పులపై వివరించి, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలకు అనువైన విత్తన కాలాలు, పంట రకాలపై సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో, ఆలేరు డివిజన్ సహాయ సంచాలకులు నిర్మల , మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తాసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ , గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి ఉప సర్పంచ్ యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారి అంజయ్య , వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భవ్యశ్రీ పుట్టినరోజు వేడుకలు

**ఆలేరు అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకు నాగరాజు కుమార్తె చిలుకు భవ్యశ్రీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా సోమవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంతి మధు, మదర్ డైరీ డైరెక్టర్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి న్యూస్):**

మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన గుండెపురి లక్ష్మీనర్సమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన మాజీ మత్స్యగిరి గుట్ట చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీమనబోయిన బిక్షపతి, జడిగే బుచ్చయ్య యాదవ్, షేక్ సైదులు, జక్కుల శంకరయ్య, పబ్బు సత్తయ్య, జక్క ఇంద్రారెడ్డి, మద్ది పాండురంగారెడ్డి, పబ్బు వెంకటేష్, మచ్చ సునీత స్వామి, సింగం మహేష్, జక్క శ్రీనివాస్ రెడ్డి, జడిగే గోపాల్, ముద్దసాని శేఖర్ రెడ్డి, మొగిలిపాక దుర్గయ్య, మచ్చ ముత్యాలు, మరగోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# సార్ ప్రక్రియను రద్దు చేయాలి

## ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధానాలను ప్రభుత్వం పునఃపరిశీలించాలి

## డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్

**ఆలేరు అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుబిడివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉరువ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్) ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ వల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించకుండా, సరైన సమాచారాన్ని అందించకుండా ఎలాంటి చర్యలు చేపట్టినా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకుండా ఎన్నికల సంఘం



బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్న నిబంధనలను పునఃపరిశీలించి, ప్రజల హక్కులను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఆలేరు పట్టణ అధ్యక్షులు యాసారపు ప్రసాద్, డివైఎఫ్ఐ ఆలేరు పట్టణ కార్యదర్శి మొరిగాడి పృథ్వీరాజ్, నాయకులు మొరిగాడి మహావీర్, నాగరాజు, రాజ్ కుమార్, కార్తీక్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవి అలంకరణలో దుర్గమ్మ

**చింతలపాలెం, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :**

చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామంలో బొడ్రాయి వద్ద అమ్మవారి మండపంలో శ్రీ కనకదుర్గమ్మ తల్లి రెండో రోజు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల్లో దొండపాడు గ్రంథాలయ చైర్మన్ వేల్పుల హనుమారెడ్డి దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీకే యూత్ అధ్యక్షుడు, సోషల్ మీడియా కన్వీనర్ దొంగల కార్తిక్, డీకే యూత్ సభ్యులు, టీమ్ మహాశక్తి యూత్ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో 2 దరఖాస్తులు..

**నూతనకల్, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**

ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడిఓ సునిత తెలిపారు.. ఈ మేరకు ప్రతి సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.. ఈ వారం ప్రజావాణి కార్యక్రమంలో రెండు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.. ఒకటి రెవెన్యూ కు సంబంధించి, మరొకటి ఐకెపికి సంబంధించిన దర ఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.. వాటిని ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..





# ఘనంగా మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నార్కట్ పల్లి, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలో చాయ్ బకెట్ వద్ద మాజీ ఎంపీపీ సూది దిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానుల మధ్య కేకు కోసి బాణాసంచా పేల్చి చాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...మీ అందరి మధ్య జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం జరుపుకునే జన్మదిన వేడుకల కన్నా ఈసారి చాలా ప్రత్యేకమని, నేను నిరంతరం బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం పనిచేస్తానని నార్కట్ పల్లి అభివృద్ధిలో నా వంతు కృషి చేస్తానని ఈరోజు రాజకీయాలకు అతీతంగా నా జన్మదిన వేడుకలకు మీ అందరూ రావడం ఆ భగవంతుని కృప వల్లే సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు దుబ్బాక శ్రీధర్, చిట్యాల రవిచంద్ర, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు వద్దేపల్లి నాగరాజు, షేర్ బావి గూడెం సర్పంచ్ బత్తుల అనంతరెడ్డి, షేక్ జానీ, మల్లేష్, జింకల కార్తీక్, బెల్లి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రహప్రవేశ వేడుకలో పాల్గొన్న నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

## లింగంపల్లి గ్రామంలో నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు,

**పెద్దవూర అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

లింగంపల్లి గ్రామానికి చెందిన నడ్డి పరమేష్ శంకరమ్మ దంపతుల ఆహ్వానం మేరకు నిర్వహించిన నూతన గృహప్రవేశ వేడుకకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. నూతన గృహప్రవేశం ప్రతి కుటుంబ జీవితంలో ఒక మధురమైన ఘట్టమని, సొంతింటి కల నెరవేరడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లమెట్టి, లక్ష్మమ్మ, హనుమంతు, ఉప సర్పంచ్ శంకర్, మాజీ సర్పంచ్ నల్లమెట్టి కృష్ణయ్య, తెప్పలమడుగు సర్పంచ్ సునీత, లక్ష్మణ్,ఇ, నాగయ్య,వార్డు మెంబర్లు, పగడాల మధు, కిలారి కోటయ్య, రాగం కోటయ్య,



శివ,రఫీ, రామాంజి, నడ్డి బాలరాజు, ఎల్లయ్య ఇద్దయ్య,గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని దంపతులకు శు



భాకాంక్షలు తెలియజేశారు.

# క్రీడలు మానసిక దృఢత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, పెంపోదిస్తాయి...!

## - మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కప్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

**మిర్యాలగూడ, అక్టోబర్ 12,(ప్రజాజ్యోతి):**

క్రీడలు శారీరక మానసిక వికాసంతోపాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొంది స్తాయని మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అన్నారు. సోమవారం టీం సి బి కే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే తనయుడు బత్తుల సాయి ప్రసన్న కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ వంటి సాంప్రదాయ క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు, క్రమశిక్షణ, ఐకమత్యంతో కూడిన స్ఫూర్తి ఆత్మవిశ్వాసం బలపడతాయన్నారు. గ్రామీణ క్రీడగా మొదలై నేడు అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ పొందుతున్న కబడ్డీ క్రీడల్లో ఉమ్మడి జిల్లాలో ఉన్న క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇలాంటి టోర్నమెంటులు వేదికగా నిలుస్తాయన్నారు. ఇలాంటి వేదికలను



క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వారితో పాటు బరిలో కబడ్డీ ఆడి జట్లను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి,



జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్, మోయిజ్, దేశిడి శేఖర్ రెడ్డి, పలువార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పీఆర్టీయూటీఎస్ చౌటుప్పల్ అధ్యక్షుడిగా కోమటిరెడ్డి మాధవరెడ్డి

## - ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయం - జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక

**చౌటుప్పల్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తామని పీఆర్టీయూటీఎస్ చౌటుప్పల్ మండల నూతన అధ్యక్షుడు కోమటిరెడ్డి మాధవరెడ్డి అన్నారు. భువనగిరిలో సోమవారం నిర్వహించిన పీఆర్టీయూటీఎస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో లింగోజిగూడెం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి మాధవరెడ్డి చౌటుప్పల్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్.. నూతన అధ్యక్షుడు మాధవరెడ్డికి నియామక పత్రం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మాధవరెడ్డి మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్, వీరారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఉపాధ్యాయ లోకం సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అకాడమిక్ కమిటీ చైర్మన్ జాలిగామ రామ్మోహన్ రావు, జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం అధ్యక్షులు తంగెళ్ల సురేందర్ రెడ్డి, పూర్వ జిల్లా అధ్యక్షులు మోటే సత్తయ్య, పూర్వ క్రీడల కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసు, జిల్లాలోని 17 మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సూర్యాపేట మార్కెట్‌ను రైతులకు మరింత చేరువ చేస్తాం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దుతా
- వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన ధరలు కల్పించేందుకు కృషి
- మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం
- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌ను రైతులకు మరింత చేరువ చేస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను రాష్ట్రంలోనే ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.రైతుల సంక్షేమంతో పాటు మార్కెట్ యార్డులో పని చేస్తున్న కార్మికుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు.సోమవారం సూర్యాపేట నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన గాల్‌వాల్యూమ్ షెడ్డుకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు మెరుగైన ధరలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్ కమిటీ పనిచేస్తుందని స్పష్టం చేశారు.మార్కెట్ లో పనిచేసే కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.మార్కెట్ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, వారి సంక్షేమాన్ని విస్మరించకుండా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం, మార్గదర్శకత్వంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. రైతులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. రైతులు, కార్మికులు, వ్యాపారులకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తూ సూర్యాపేట మార్కెట్‌ను ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.నూతన గాల్‌వాల్యూమ్ షెడ్డు నిర్మాణం మార్కెట్ యార్డులో సదుపాయాల పెంపునకు దోహదపడుతుందని, భవిష్యత్తులో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు మార్కెట్ కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా,మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎండి ఫసియోద్దిన్,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, అడ్తి అసోసియేషన్, అపరాల అసోసియేషన్, ట్రేడర్స్ అసోసియేషన్, మిల్లర్ల అసోసియేషన్, హమాలి కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన దళిత సంఘాల రాష్ట్ర నాయకులు

**నార్కట్ పల్లి, అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):**

పట్టణ కేంద్రంలో మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర నాయకులు బోడ ఎల్లయ్య,దళిత యువజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చింత లక్ష్మణ్ లు కలిసి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించి కేకు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా చింత లక్ష్మణ్, బోడ ఎల్లయ్యలు సంయుక్తంగా కలిసి మాట్లాడుతూ... నార్కెట్పల్లి మండల అభివృద్ధిలో నరేందర్ రెడ్డి పాత్ర మరువ లేవని ఆయన ఎంపీపీగా ఉన్న కాలంలో మండలంలో ఎనలేని అభివృద్ధి జరిగిందని ప్రతి గ్రామంలో రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాలు అనేకంగా జరిగాయని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి అందాయని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు నరేందర్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.



# రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించిన అధికారులు

**వలిగొండ, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి న్యూస్):**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని వెలువర్తి రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, రబీ సీజన్‌పై వాటి ప్రభావం, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానం, పంటల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఏపీఎం అంజయ్య, సర్పంచ్ చెముడాల అనిత, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ బూడిద నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు దయాకర్, సాయి, కిరణ్, పంచాయతీ కార్యదర్శి గిరిబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



